క్లుప్తంగా

కమాన్‌పూర్ పీహెచ్‌సీ సందర్శన



వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రామగుండం మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీ ప్రజలకు ఏవిధమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయో తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఫీల్డ్ వర్క్ రికార్డు చేసుకున్నారు. కొద్ది రోజుల్లో గ్రామాన్ని విద్యార్థులు దత్తత తీసుకొని వైద్య సేవలపై అవగాహన కల్పిస్తారని రవీందర్ తెలిపారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో రవిసింగ్, వైద్యాధికారి అశోక్‌కుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన చెరుకు లచ్చయ్య, దాడి చంద్రయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఇద్దరికి రూ.5వేల చొప్పున రూ.10వేలు బాధితులకు అందజేశాడు. కార్యక్రమంలో నాయకులు పల్లె సురేశ్, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, జేకే యాదవ్, వెంకటేశ్, అరుణ్, సాగర్, మద్దెల స్వామి ఉన్నారు.

అనాథ పిల్లల కోసం విరాళాల సేకరణ

మంథని: అనాథ పిల్లల సాయం కోసం మంథనికి చెందిన రైతు అక్షయిని రూ.3వేలు విరాళాలు సేకరించి బాలల సంరక్షణ సంస్థకు అందించారు. ఈ మేరకు శనివారం కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చిన్నారికి మెడల్, సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి సబ్‌స్టేషన్‌లో పునరుద్ధరణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అంతర్గాం ట్రాన్స్‌కో ఏఈ శంకర్ తెలిపారు. దీని పరిధిలో ఉన్న మద్దిర్యాల, విసంపేట, పొట్యాల, బ్రాహ్మణపల్లి, టీటీఎస్ అంతర్గాం, విలేజి అంతర్గాం, ఆకెనపల్లి, సోమనపల్లి, ఎగ్లాస్‌పూర్, ముర్మూర్, ఎల్లంపల్లి, కుందనపల్లి, పెద్దంపేట, రాయదండి, లింగాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



హారతి ఇస్తున్న పూజారి రమేశ్

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం వేణుగోపాలస్వామి ఆలయంలో శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో పాటు కార్తీక పౌర్ణమి సందర్భంగా శనీశ్వరునికి ఆముదం, నువ్వుల నూనె, పంచామృతాలతో ప్రత్యేక పూజలను పూజారులు రమేశ్, మహేశ్ నిర్వహించారు. అనంతరం భక్తులు పూజారులకు దీపాలు దానం చేశారు. పూజకు హాజరైన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాల్లో ఆలయల కమిటీ చైర్మన్‌లు అల్లెంకి సత్యనారాయణ, పల్లా మురళి పాల్గొన్నారు.

విగ్రహానికి ముసుగు వేశారు



ముత్తారం: మండలంలోని ఓడేడ్ బస్టాండ్‌లో మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి శనివారం అధికారులు ముసుగు వేశారు. 'ఈ విగ్రహానికి ఎన్నికల కోడ్ వర్తించదా!' అని 'సాక్షి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా విగ్రహానికి ముసుగు వేశారు.

సాక్షి ఎఫెక్ట్

ఓటుహక్కు వినియోగించుకోవాలి

- అవగాహన కల్పిస్తున్న చైతన్యయాత్ర కళాబృందం
- పాఠశాలల్లో మాక్ పోలింగ్

కాల్వశ్రీరాంపూర్: ప్రతి పౌరుడు ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరుతూ పలు గ్రామాల్లో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంతోపాటు తారుపల్లి గ్రామాల్లో జెడ్పీ హైస్కూల్, క్రిసెంట్, వేదవ్యాస, కాకతీయ విద్యాసంస్థలు ఓటుహక్కు వినియోగంపై శనివారం అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహనా చారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టం చేయడానికి ఓటు హక్కు వజ్రాయుధం వంటిదన్నారు. ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించుకునే విధంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. ఎంఈవో రాజయ్య మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ స్థాపనలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీవో గోవర్ధన్, ఆర్‌ఐలు నర్సింగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

జ్యోతినగర్: రామగుండం నియోజవర్గంలో అత్యధిక ఓటు నమోదు శాతానికి కృషి చేయడానికి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఓటు ప్రాముఖ్యత, హక్కుపై అవగాహన కల్పించారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి, న్యూపీకేరామయ్యకాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 30న అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం చైతన్య యాత్ర కళాబృందం సభ్యులు ఓటు ఆవశ్యకతపై ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్లు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆర్‌పీలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జ్యోతినగర్: అవగాహన కల్పిస్తున్న కళాబృందం



గోదావరిఖనిటౌన్: మాక్ పోలింగ్



కాల్వశ్రీరాంపూర్: తారుపల్లి జెడ్పీ హైస్కూల్లో

పాఠశాల విద్యార్థులకు మాక్ పోలింగ్

గోదావరిఖనిటౌన్: నగరంలోని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికలు, ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలల డైరెక్టర్ మంజులశ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ అరుణ

ఎలిగేడు: మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని మహిళా సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశంలో మహిళల హక్కు, తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా మహిళల చట్టాలు, ప్రభుత్వ పథకాలు, పొదుపు పథకాలు, మహిళా సాధికారిత, సఖి సేవలు, హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 1098, 14567, 102, 100 డయల్ గురించి, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామానికి చెందిన ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం తిరుపతి, ఏపీఎం సుధాకర్, సీసీ జ్యోతి, ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, మండల సమాఖ్య ఈసీ మెంబర్లు, వీవోఏలు, అంగన్‌వాడీ ఆయా, ఓటర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. రామగుండం ప్రాజెక్టు నాలుగో యూనిట్-4 లో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో కుందనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గత నెల గుంటి శ్రీనివాస్ మృతి చెందాడు. శ్రీనివాస్ కుటుంబం నిరుపేద స్థితిలో ఉండడంతో యూనిట్-4 షిఫ్ట్ ఆపరేషన్ అధికారులు, ఇంజనీర్లు రూ.66,500, కార్మికులు రూ.5వేలు మొత్తంగా రూ.71,500 అన్నపూర్ణకాలనీలోని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు పురుషోత్తం, రవీందర్, శ్రీనివాస్, నాగభూషణం, మల్లేశ్, శంకర్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణాలతో ఉదయం శ్రీఅయ్యప్ప స్వామి మూల విరాట్‌తో పాటు గణపతి స్వామి, నాగరాజు, సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో పాటు 108 కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించి ఆలయ శిఖర సంప్రోక్షణ చేశారు. మధ్యాహ్నం మహా అన్నదానం (భిక్ష) నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన గురుస్వామి సారంగాచారి గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు



వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్: కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పాలు, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలు దానంగా ఇవ్వడం చాలా మంచిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ధాత్రి దామోదర తులసీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన పూజా విధానం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఐదు ఇళ్లకు కన్నం

- 5తులాల బంగారం, రూ.1.50లక్షల నగదు చోరీ



వేలిముద్రలు సేకరిస్తున్న ఫోరెన్సిక్ సిబ్బంది, సీఐ

యైటింక్లయిన్‌కాలనీ: తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ మహాత్మ గాంధీనగర్ ఏరియాలోని తాళం వేసి ఉన్న ఐదు సింగరేణి క్వార్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చోరీకి పాల్పడ్డారు. గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొడ్డు రాజేశ్ నివాసం ఉంటున్న ఎండీ బ్లాక్-7 కె క్వార్టర్‌లో రూ.1.50లక్షల నగదు దొంగతనం జరిగినట్లు పేర్కొన్నారు. తాడవేని అనిల్ కుమార్ బ్లాక్-9జీ క్వార్టర్‌లో, ఊరగొండ శివకృష్ణ బ్లాక్ 7ఎల్ క్వార్టర్‌లలో 5 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిపారు. మిగతా రెండు క్వార్టర్లలో ఇప్పలపాటి తిరుపతి, బ్లాక్ 10కె, గూగులోత్ రాజు నాయక్ 10డిలో తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ రెండో సీఐ అఫ్జలోద్దీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సినీ, మిమిక్రీ ఆర్టిస్టుకు సన్మానం



సన్మానిస్తున్న ఎన్జీవో ఆర్గనైజేషన్

రామగుండం: పట్టణానికి చెందిన సినీ, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డిని శనివారం న్యూఢిల్లీలోని ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సహకారంతో ఆసరా ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందజేశారు. కాగా అవార్డు గ్రహీత శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని సినీ రంగానికి చెందిన తనకు ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కాగా శివారెడ్డికి అవార్డు రావడంపై పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 1988–89వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి బాల్యమిత్ర బృందం హర్షం వ్యక్తం చేసింది.

మంథనిలో పోలీసుల కవాతు



మంథని: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం మంథనిలో పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలో ప్రధాన వీధుల్లో సీఆర్‌పీఎఫ్‌తో పాటు సివిల్ పోలీసులు కవాతు నిర్వహించారు. మంథని, రామగిరి, కమాన్‌పూర్‌తో పాటు సుమారు వంద మంది కేంద్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన దేవ రాజు(52)అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. శనివారం మృతుని తల్లి దేవ అనసూర్యకు నానేస్తం చారిటబుల్ ట్రస్టు ద్వారా 25కిలోల బియ్యం, రూ.2వేల నగదు అందించారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి వెంగళదాస్ అశోక్, ట్రస్టు ఆర్గనైజింగ్ వీరగోని లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బాలుసాని పర్శరాములుగౌడ్, భూసారపు రమేశ్, దేవ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

జ్యోతినగర్: కాంగ్రెస్ జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా వేముల కృష్ణయ్యను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య కాంగ్రెస్‌కు చేసిన సేవలను గుర్తించి నియమించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కృష్ణయ్య ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలి



మొక్క నాటుతున్న విద్యార్థులు

జ్యోతినగర్: యువత క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎన్‌సీసీ అధికారి సంజయ్ అన్నారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశసేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక అని అన్నారు. ఎన్‌సీసీతో క్రమశిక్షణ, ఐకమత్యం అలవర్చుకోవచ్చన్నారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఎన్‌సీసీ అధికారి సంజయ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబద్ధాలు మాట్లాడిన సీఎం కేసీఆర్

గోదావరిఖని: గోదావరిఖనిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అన్నీ అబద్ధాలే మాట్లాడారని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

మక్కాన్‌సింగ్ గెలవాలని పూజలు

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలవాలని పుట్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం ధర్మారం మండలంలోని ఖిలావనపర్తిలో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. నాయకులు వేల్పుల రాజ్‌కుమార్, తోట ప్రశాంత్, నార శంకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గోదావరిఖని: పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షుడు ఆ పార్టీ రామగుండం అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

కేసీఆర్‌కు ఆర్టీసీ కార్మికులు బుద్ధి చెప్పాలి

గోదావరిఖనిటౌన్: మాయ మాటలు చెప్పి, మోసం చేసిన కేసీఆర్‌కు ఆర్టీసీ కార్మికులు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ డిపో వద్ద కార్మికులను కలిసి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



పార్టీలో చేరిన వారితో మక్కాన్‌సింగ్

కుందనపల్లిలో ప్రచారం

రామగుండం: కుందనపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ మేకల సరస్వతి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహేశ్, నాయకులున్నారు.

గ్యారంటీలను అమలు చేస్తాం

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి, రామారావుపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కలగూడుర్ గ్రామాల్లో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి పాలకుర్తి మాజీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను ఓటేసి గెలిపించండి

కాల్వశ్రీరాంపూర్: తాను బీసీ బిడ్డను.. ఓటేసి గెలిపిస్తే మీరు గెలిచినట్లేనని బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష ప్రజలను కోరారు. శనివారం కాల్వశ్రీరాంపూర్, కునారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అగ్రకులాల ఆధిపత్యంలో ఇంకెన్నాళ్లు బతుకుదామని ప్రశ్నించారు. బహుజనులందరం ఏకమై, ఇకనైనా చరిత్రను మార్చుదాం.. కలిసి రండి.. అని విజ్ఞప్తి చేశారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి జాగాతోపాటు నిర్మాణానికి నిధులు, అర్హులైన వారికి ఎకరం వ్యవసాయ భూమి, యువతకు ఉపాధి, విద్యావంతులకు అర్హతను బట్టి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రియాజ్, కుమ్మరికుంట రవికుమార్, శారద, స్వప్న, అశోక్, మహేందర్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



దాసరి ఉషను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థి 'అడ్లూరి'ని గెలిపించాలి

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మునియప్ప కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మారం మండలంలోని పత్తిపాక క్రాస్‌రోడ్డు వద్ద శనివారం రాత్రి పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నింటినీ అమలు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పత్తిపాక ఎంపీటీసీ సభ్యుడు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు గంధం మహిపాల్, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బాలునాయక్, ఎదుల్ల అంజయ్య, బద్దం ఎల్లారెడ్డి, నర్సింహారెడ్డి, సురేశ్, కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి మునియప్ప

మంత్రి 'కొప్పుల'కు మద్దతుగా ప్రచారం

జూలపల్లి: ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా జూలపల్లి మండలంలోని అబ్బాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పత్తిపాక సింగిల్‌విండో వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, సర్పంచ్ ఈర్ల మల్లేశం, మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, డైరెక్టర్ గాండ్ల చంద్రయ్య తదితరులున్నారు.



అబ్బాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని అభివృద్ధికి ఒక్క అవకాశం కల్పించండి

మంథని: గత పాలకుల మూలంగా మంథనిలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని, ఈసారి ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని మండలం నాగేపల్లిలో ఆయన ప్రచారం చేశారు. బీజేపీ ద్వారానే పేదవారికి మేలు జరుగుతుందన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న సునీల్‌రెడ్డి

త్రుటిలో తప్పిన ప్రమాదం

జూలపల్లి: కారు ముందు టైరి పేలిపోవడంతో మెయిన్‌రోడ్డుపై పార్కింగ్ చేసిన టూ వీలర్‌ను ఢీకొని పక్కనే ఉన్న మురుగు కాల్వపైకి వెళ్లి ఆగడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మారం మండలంలోని పత్తిపాకకు చెందిన బైరి శ్రీనివాస్ గోదావరిఖనిలో నివాసముంటున్నాడు. శ్రీనివాస్ అత్తగారిది అబ్బాపూర్ కావడంతో శనివారం హ్యుందాయ్ కారు నెంబర్ ఏపీ15 ఏజే 4445 నంబర్ గల కారులో వస్తుండగా మండల కేంద్రంలోని ప్రధాన దారిపై టైరు పేలి టూ వీలర్‌ను ఢీకొంది. రోడ్డుపక్కనే ఉన్న మురుగు కాలువపైకి దూసుకెళ్లగా కారు, టూ వీలర్ ధ్వంసమయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై వెంకటకృష్ణ పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

28న జిల్లాస్థాయి జూడో జట్ల ఎంపిక

సుల్తానాబాద్(పెద్దపల్లి): కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఈనెల 28న జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జూడో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిలివేరి మహేందర్ శనివారం తెలిపారు. వివిధ విభాగాల్లో నిర్వహించే పోటీలకు 2009 నుంచి 2011 ఏళ్ల మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. జిల్లాస్థాయిలో రాణించిన క్రీడాకారులను డిసెంబర్ 5, 6 తేదీల్లో సుల్తానాబాద్‌లో నిర్వహించే 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు 9949830494 నంబరును సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

కమాన్‌పూర్ పీహెచ్‌సీ సందర్శన



వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రామగుండం మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీ ప్రజలకు ఏవిధమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయో తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఫీల్డ్ వర్క్ రికార్డు చేసుకున్నారు. కొద్ది రోజుల్లో గ్రామాన్ని విద్యార్థులు దత్తత తీసుకొని వైద్య సేవలపై అవగహన కల్పిస్తారని రవీందర్ తెలిపారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో రవిసింగ్, వైద్యాధికారి అశోక్‌కుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన చెరుకు లచ్చయ్య, దాడి చంద్రయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఇద్దరికి రూ.5వేల చొప్పున రూ.10వేలు బాధితులకు అందజేశాడు. కార్యక్రమంలో నాయకులు పల్లె సురేశ్, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, జేకే యాదవ్, వెంకటేశ్, అరుణ్, సాగర్, మద్దెల స్వామి ఉన్నారు.

అనాథ పిల్లల కోసం విరాళాల సేకరణ

మంథని: అనాథ పిల్లల సాయం కోసం మంథనికి చెందిన రైతు అక్షయిని రూ.3వేలు విరాళాలు సేకరించి బాలల సంరక్షణ సంస్థకు అందించారు. ఈ మేరకు శనివారం కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చిన్నారికి మెడల్, సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి సబ్‌స్టేషన్‌లో పునరుద్ధరణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అంతర్గాం ట్రాన్స్‌కో ఏఈ శంకర్ తెలిపారు. దీని పరిధిలో ఉన్న మద్దిర్యాల, విసంపేట, పొట్యాల, బ్రాహ్మణపల్లి, టీటీఎస్ అంతర్గాం, విలేజి అంతర్గాం, ఆకెనపల్లి, సోమనపల్లి, ఎగ్లాస్‌పూర్, ముర్మూర్, ఎల్లంపల్లి, కుందనపల్లి, పెద్దంపేట, రాయదండి, లింగాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



హారతి ఇస్తున్న పూజారి రమేశ్

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం వేణుగోపాలస్వామి ఆలయంలో శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో పాటు కార్తీక పౌర్ణమి సందర్భంగా శనీశ్వరునికి ఆముదం, నువ్వుల నూనె, పంచామృతాలతో ప్రత్యేక పూజలను పూజారులు రమేశ్, మహేశ్ నిర్వహించారు. అనంతరం భక్తులు పూజారులకు దీపాలు దానం చేశారు. పూజకు హాజరైన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్‌లు అల్లెంకి సత్యనారాయణ, పల్లా మురళి పాల్గొన్నారు.

విగ్రహానికి ముసుగు వేశారు



ముత్తారం: మండలంలోని ఓడేడ్ బస్టాండ్‌లో మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి శనివారం అధికారులు ముసుగు వేశారు. 'ఈ విగ్రహానికి ఎన్నికల కోడ్ వర్తించదా!' అని 'సాక్షి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా విగ్రహానికి ముసుగు వేశారు.

సాక్షి ఎఫెక్ట్

ఓటుహక్కు వినియోగించుకోవాలి

- అవగాహన కల్పిస్తున్న చైతన్యయాత్ర కళాబృందం
- పాఠశాలల్లో మాక్ పోలింగ్



జ్యోతినగర్: అవగాహన కల్పిస్తున్న కళాబృందం

కాల్వశ్రీరాంపూర్: ప్రతి పౌరుడు ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరుతూ పలు గ్రామాల్లో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంతోపాటు తారుపల్లి గ్రామాల్లో జెడ్పీ హైస్కూల్, క్రిసెంట్, వేదవ్యాస, కాకతీయ విద్యాసంస్థలు ఓటుహక్కు వినియోగంపై శనివారం అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహానా చారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టం చేయడానికి ఓటుహక్కు వజ్రాయధం వంటిదన్నారు. ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించుకునే విధంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. ఎంఈవో రాజయ్య మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ స్థాపనలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీవో గోవర్దన్, ఆర్ఐలు నర్సింగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

జ్యోతినగర్: రామగుండం నియోజవర్గంలో అత్యధిక ఓటు నమోదు శాతానికి కృషి చేయడానికి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఓటు ప్రాముఖ్యత, హక్కుపై అవగాహన కల్పించారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి, న్యూపీకేరామయ్యకాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 30న అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం చైతన్య యాత్ర కళాబృందం సభ్యులు ఓటు ఆవశ్యకతపై ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్లు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆర్పీలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గోదావరిఖనిటౌన్: మాక్ పోలింగ్



కాల్వశ్రీరాంపూర్: తారుపల్లి జెడ్పీ హైస్కూల్లో

పాఠశాల విద్యార్థులకు మాక్ పోలింగ్

గోదావరిఖనిటౌన్: నగరంలోని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికలు, ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలల డైరెక్టర్ మంజులశ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ అరుణ

ఎలిగేడు: మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని మహిళా సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశంలో మహిళల హక్కు, తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా మహిళల చట్టాలు, ప్రభుత్వ పథకాలు, పొదుపు పథకాలు, మహిళా సాధికారిత, సఖి సేవలు, హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 1098, 14567, 102, 100 డయల్ గురించి, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామానికి చెందిన ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం తిరుపతి, ఏపీఎం సుధాకర్, సీసీ జ్యోతి, ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, మండల సమాఖ్య ఈసీ మెంబర్లు, వీవోఏలు, అంగన్‌వాడీ ఆయా, ఓటర్లు పాల్గొన్నారు.

సినీ, మిమిక్రీ ఆర్టిస్టుకు సన్మానం



సన్మానిస్తున్న ఎన్‌జీవో ఆర్గనైజేషన్

రామగుండం: పట్టణానికి చెందిన సినీ, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డిని శనివారం న్యూఢిల్లీలోని ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సహకారంతో ఆసరా ఎన్‌జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందజేశారు. కాగా అవార్డు గ్రహీత శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని సినీ రంగానికి చెందిన తనకు ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కాగా శివారెడ్డికి అవార్డు రావడంపై పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 1988–89వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి బాల్యమిత్ర బృందం హర్షం వ్యక్తం చేసింది.

కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. రామగుండం ప్రాజెక్టు నాలుగో యూనిట్–4 లో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో కుందనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గత నెల గుంటి శ్రీనివాస్ మృతి చెందాడు. శ్రీనివాస్ కుటుంబం నిరుపేద స్థితిలో ఉండడంతో యూనిట్–4 షిఫ్ట్ ఆపరేషన్ అధికారులు, ఇంజనీర్లు రూ.66,500, కార్మికులు రూ.5వేలు మొత్తంగా రూ.71,500 అన్నపూర్ణకాలనీలోని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు పురుషోత్తం, రవీందర్, శ్రీనివాస్, నాగభూషణం, మల్లేశ్, శంకర్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో పోలీసుల కవాతు



మంథని: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం మంథనిలో పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలో ప్రధాన వీధుల్లో సీఆర్‌పీఎఫ్‌తో పాటు సివిల్ పోలీసులు కవాతు నిర్వహించారు. మంథని, రామగిరి, కమాన్‌పూర్‌తో పాటు సుమారు వంద మంది కేంద్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాలతో ఉదయం శ్రీఅయ్యప్ప స్వామి మూల విరాట్‌తో పాటు గణపతి స్వామి, నాగరాజు, సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో పాటు 108 కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించి ఆలయ శిఖర సంప్రోక్షణ చేశారు. మధ్యాహ్నం మహా అన్నదానం (బిక్ష) నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన గురుస్వామి సారంగాచారి గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన దేవ రాజు(52)అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. శనివారం మృతుని తల్లి దేవ అనసూర్యకు నానేస్తం చారిటబుల్ ట్రస్టు ద్వారా 25కిలోల బియ్యం, రూ.2వేల నగదు అందించారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి వెంగళదాస్ అశోక్, ట్రస్టు ఆర్గనైజింగ్ వీరగోని లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బాలుసాని పర్శరాములుగౌడ్, భూసారపు రమేశ్, దేవ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు



వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్: కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పాలు, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలు దానంగా ఇవ్వడం చాలా మంచిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ధాత్రి దామోదర తులసీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన పూజా విధానం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

జ్యోతినగర్: కాంగ్రెస్ జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా వేముల కృష్ణయ్యను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య కాంగ్రెస్‌కు చేసిన సేవలను గుర్తించి నియమించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కృష్ణయ్య ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

తాళం వేసిన ఐదు ఇళ్లకు కన్నం

- 5తులాల బంగారం, రూ.1.50లక్షల నగదు చోరీ



వేలిముద్రలు సేకరిస్తున్న ఫోరెన్సిక్ సిబ్బంది, సీఐ

యైటింక్లయిన్‌కాలనీ: తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ మహాత్మ గాంధీనగర్ ఏరియాలోని తాళం వేసి ఉన్న ఐదు సింగరేణి క్వార్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చోరీకి పాల్పడ్డారు. గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొడ్డు రాజేశ్ నివాసం ఉంటున్న ఎండీ బ్లాక్–7 క్వార్టర్‌లో రూ.1.50లక్షల నగదు దొంగతనం జరిగినట్లు పేర్కొన్నారు. తాడవేని అనిల్ కుమార్ బ్లాక్–9జీ క్వార్టర్‌లో, ఊరగొండ శివకృష్ణ బ్లాక్ 7ఎల్ క్వార్టర్‌లలో 5 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిపారు. మిగతా రెండు క్వార్టర్లలో ఇప్పలపాటి తిరుపతి, బ్లాక్ 10కె, గుగులోత్ రాజు నాయక్ 10డిలో తాళలు పగులగొట్టి ఉన్నాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ రెండో సీఐ అఫ్జలోద్దీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలి



మొక్క నాటుతున్న విద్యార్థులు

జ్యోతినగర్: యువత క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎన్‌సీసీ అధికారి సంజయ్ అన్నారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశసేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక అని అన్నారు. ఎన్‌సీసీతో క్రమశిక్షణ, ఐకమత్యం అలవర్చుకోవచ్చన్నారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఎన్‌సీసీ అధికారి సంజయ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబద్ధాలు మాట్లాడిన సీఎం కేసీఆర్



పార్టీలో చేరిన వారితో మక్కాన్‌సింగ్

గోదావరిఖని: గోదావరిఖనిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అన్నీ అబద్ధాలే మాట్లాడారని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

మక్కాన్‌సింగ్ గెలవాలని పూజలు

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలవాలని పుట్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం ధర్మారం మండలంలోని ఖిలావనపర్తిలో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. నాయకులు వేల్పుల రాజ్‌కుమార్, తోట ప్రశాంత్, నార శంకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గోదావరిఖని: పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షుడు ఆ పార్టీ రామగుండం అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

కేసీఆర్‌కు ఆర్టీసీ కార్మికులు బుద్ధి చెప్పాలి

గోదావరిఖనిటౌన్: మాయ మాటలు చెప్పి, మోసం చేసిన కేసీఆర్‌కు ఆర్టీసీ కార్మికులు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ డిపో వద్ద కార్మికులను కలిసి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కుందనపల్లిలో ప్రచారం

రామగుండం: కుందనపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ మేకల సరస్వతి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహేశ్, నాయకులున్నారు.

గ్యారంటీలను అమలు చేస్తాం

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి, రామారావుపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కలగూడుర్ గ్రామాల్లో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి పాలకుర్తి మాజీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను ఓటేసి గెలిపించండి



దాసరి ఉషను సన్మానిస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్: తాను బీసీ బిడ్డను.. ఓటేసి గెలిపిస్తే మీరు గెలిచినట్లేనని బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష ప్రజలను కోరారు. శనివారం కాలవశ్రీరాంపూర్, కునారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అగ్రకులాల ఆధిపత్యంలో ఇంకెన్నాళ్లు బతుకుదామని ప్రశ్నించారు. బహుజనులందరం ఏకమై, ఇకనైనా చరిత్రను మార్చుదాం.. కలిసి రండి.. అని విజ్ఞప్తి చేశారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి జాగాతోపాటు నిర్మాణానికి నిధులు, అర్హులైన వారికి ఎకరం వ్యవసాయ భూమి, యువతకు ఉపాధి, విద్యావంతులకు అర్హతను బట్టి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రియాజ్, కుమ్మరికుంట రవికుమార్, శారద, స్వప్న, అశోక్, మహేందర్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి 'అడ్లూరి'ని గెలిపించాలి



మాట్లాడుతున్న మంత్రి మునియప్ప

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మునియప్ప కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మారం మండలంలోని పత్తిపాక క్రాస్‌రోడ్డు వద్ద శనివారం రాత్రి పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నింటినీ అమలు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పత్తిపాక ఎంపీటీసీ సభ్యుడు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు గంధం మహిపాల్, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బాలునాయక్, ఎదుల్ల అంజయ్య, బద్దం ఎల్లారెడ్డి, నర్సింహారెడ్డి, సురేశ్, కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'కొప్పుల'కు మద్దతుగా ప్రచారం



అబ్బాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

జూలపల్లి: ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా జూలపల్లి మండలంలోని అబ్బాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పత్తిపాక సింగిల్‌విండో వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, సర్పంచ్ ఈర్ల మల్లేశం, మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, డైరెక్టర్ గాండ్ల చంద్రయ్య తదితరులున్నారు.

మంథని అభివృద్ధికి ఒక్క అవకాశం కల్పించండి



ఓటు అభ్యర్థిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: గత పాలకుల మూలంగా మంథనిలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని, ఈసారి ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని మండలం నాగేపల్లిలో ఆయన ప్రచారం చేశారు. బీజేపీ ద్వారానే పేదవారికి మేలు జరుగుతుందన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

జూలపల్లి: కారు ముందు టైరి పేలిపోవడంతో మెయిన్‌రోడ్డుపై పార్కింగ్ చేసిన టూ వీలర్‌ను ఢీకొని పక్కనే ఉన్న మురుగు కాల్వపైకి వెళ్లి ఆగడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మారం మండలంలోని పత్తిపాకకు చెందిన బైరి శ్రీనివాస్ గోదావరిఖనిలో నివాసముంటున్నాడు. శ్రీనివాస్ అత్తగారిది అబ్బాపూర్ కావడంతో శనివారం హ్యుండాయ్ కారు నెంబర్ ఏపీ15 ఏజే 4445 నంబర్ గల కారులో వస్తుండగా మండల కేంద్రంలోని ప్రధాన దారిపై టైరు పేలి టూ వీలర్‌ను ఢీకొంది. రోడ్డుపక్కనే ఉన్న మురుగు కాలువపైకి దూసుకెళ్లగా కారు, టూ వీలర్ ధ్వంసమయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై వెంకటకృష్ణ పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

28న జిల్లాస్థాయి జూడో జట్ల ఎంపిక

సుల్తానాబాద్(పెద్దపల్లి): కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఈనెల 28న జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జూడో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిలివేరి మహేందర్ శనివారం తెలిపారు. వివిధ విభాగాల్లో నిర్వహించే పోటీలకు 2009 నుంచి 2011 ఏళ్ల మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. జిల్లాస్థాయిలో రాణించిన క్రీడాకారులను డిసెంబర్ 5, 6 తేదీల్లో సుల్తానాబాద్‌లో నిర్వహించే 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు 9949830494 నంబరును సంప్రదించాలని కోరారు.